**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15-03-2017.**

# ప్రజల యొక్క ట్రాఫిక్ సమస్యలను తెలుసుకొనుటకు ట్రాఫిక్ ఎడ్వైజరీ కమిటీ మీటింగ్ ఏర్పాటు.

నవ్యాంధ్రప్రదేశ్ యొక్క రాజధాని అయిన విజయవాడలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడానికి తగిన సూచనలు మరియు సలహాలను తీసుకుని సమస్యను పరిష్కరించాలనే ఉద్ధేశంతో నగర పోలీస్ కమీషనర్ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు నగర డిప్యూటీ పోలీస్ కమీషనర్గారు శ్రీ క్రాంతిరాణా టాటా ఐ.పి.యస్ గారు సి.ఆర్.డి.ఏ., ఆర్.టి.సి., ఆర్ అండ్ బి, మున్సిపల్ మరియు నేషనల్ హైవే అథారిటి అధికారులతో కలిసి ఒక ట్రాఫిక్ ఎడ్వైజరీ కమిటిగా ఏర్పడిన సంగతి విధితమే.

వీరు ది.13.03.2017న విధ్యాదరపురం సితారా సెంటర్ సమీపంలోని యన్ కన్వేక్షన్ నందు పైన తెలిపిన అధికారులు విధ్యాదరపురం, ఒన్టౌన్, చిట్టినగర్ ప్రాంతాల ఆటోడ్రైవర్లు మరియు స్థానికులతో కలిసి మీటింగ్ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ఆ చుట్టుపక్కల ప్రాంతాల వారు పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందుల గురించి చర్చించడం, మరియు ఆ సమస్యలను పరిష్కరించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలను మరియు చర్యలను గూర్చి కూలంకషంగా చర్చించడం జరిగింది. సంబందిత సమస్యలపై ప్రజలు ఈ ట్రాఫిక్ ఎడ్వైజరీ కమిటీ (పోలీసుల) ద్వారా సంబందిత అధికారులకు తెలియజేసి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

అదే విధంగా ఈ రోజు అనగా ది.15.03.2017న కృష్ణలంక పరిధిలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ కళ్యాణమండపంలో శ్రీ క్రాంతిరాణా టాటా ఐ.పి.యస్ గారు సి.ఆర్.డి.ఏ., ఆర్.టి.సి., ఆర్ అండ్ బి, మున్సిపల్ మరియు నేషనల్ హైవే అథారిటి అధికారులతో కలిసి చుట్టుప్రక్క ప్రాంతాల ఆటోడ్రైవర్లు మరియు స్థానిక ప్రజలతో మీటింగ్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమెరికన్ ఆసుపత్రి సెంటర్, రైతు బజార్, రాఘవయ్యాపార్క్, బందర్ రోడ్డు, కృష్ణలంక నేషనల్ హైవే, వారధి ఏరియాలలో జరుగు ప్రమాదాలను గూర్చి మరియు స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గురించి కూలంకషంగా చర్చించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి వారి వద్ద నుండి సలహాలను సూచనలు కూడా అడిగి తెలసుకున్నారు. త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది స్థానిక ప్రజలు మరియు ఆటోడ్రైవర్లు పాల్గోని వారి సమస్యలను మరియు సమస్యల పరిష్కారానికి సూచనలు మరియు సలహాలను తెలిపినారు.

---xx---